

# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 8 | ఆగస్టు | 2023 | పేజీలు : 6


## నూతన డిఏస్‌పి ను సన్మానించిన జగిని వెంకన్న



**నల్గొండ– ఆగస్టు (మనం న్యూస్ ) :** నల్లగొండ జిల్లా నూతన డి.ఎస్.పి గా శ్రీధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు సోమవారం,జగిని టెక్స్ టైల్స్ అధినేత జగిని వెంకన్న మర్యాద పూర్వకంగా కలిసి బొకే, చేనేత శాలువా తో సత్కరించారు.. ఈ సందర్భంగా గత 65 సంవత్సరాలనుండి వస్త్ర వ్యాపారం చేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న,జగిని సేవల గురించి, ,ప్రతీ సంవత్సర%శీ% చలివేంద్ర ములు, బారికేడ్స్ మరియు ప్రజా సేవా కార్యక్రమం ల గురించి వివరించారు...అలాగే జగిని దంత శాల ద్వారా కూడా బీదవారికి ఉచిత ట్రీట్మెంట్, సేవలు, అందిస్తున్నామని డాక్టర్ జగిని ఆదిత్య తెలిపారు.... ఈ సందర్భంగా డిఏ స్ పి ని జగిని వెంకన్నను అభినందించినారు..

# కాసుల కోసం..కొర్రీలు

- న్యాయస్థానం సూచనతో విచారణ జరిపి క్లీన్ చీట్ ఇచ్చిన రెవెన్యూ డివిజన్ అధికారి
- మా భూములు మాకివ్వండని బాధిత రైతు కుటుంబాలు
- ఆర్డీఓ ఆదేశాలను బేఖతర్ చేస్తున్న వైనం
- తాతల కాలం నుండి సేద్యం చేస్తున్న 700 వందల మంది అన్నదాతలు
- తకు న్యాయం చేయాలంటు బాధితులు ప్రజావాణిలో మొర
- మినామేశాలు లెక్కిస్తున్న ఉద్యోగులంటు విమర్శలు



**సూర్యాపేట ఆగస్టు 07 మనం ప్రతినిధిః**
సూర్యాపేట జిల్లాలోని మద్దిరాల మండల పరిధిలోని ముకుందాపురం, చందుపట్ల, బిక్కుమళ్ల, పెద్దనెమిల, కొత్తపల్లిలకు చెందిన సూమారు 700 మంది రైతులు తమ భూములను ప్రభుత్వం పట్ట చేయడంలేదని, బాధితులు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు..... వివరాల్లోకి వెళితే..... ఉమ్మడి నూతనకల్ మండలం, ప్రస్తుత మద్దిరాల మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు తమ తాతల కాలం నుండి సేధ్యం చేసుకుంటు జీవనం కొనసాగిస్తున్నారు..... అయితే 1968లో అప్పటి దొర జిన్నారెడ్డి కుటుంబీలకు సంబంధించిన భూములను కొనుగోలు చేసుకుని, గత 55 ఏండ్లుగా వ్యవసాయం చేసుకుంటు, భూమిని నమ్ముకుని జీవిస్తున్నారు..... ఇటివల సీలింగ్ భూములలో తమ భూములు ఉన్నాయంటు ప్రభుత్వం కొత్త వాదనను తెరపైకి తేవడంతో..... తాము అప్పటి పట్టదారుడు జిన్నారెడ్డి కుటుంబీల నుండి కొనుగోలు చేసి సేధ్యం చేస్తున్నామని, రైతులు కోర్టును ఆశ్రయించారు....... దీనిలో భాగంగా న్యాయ స్థానం సంబంధిత ఆర్‌డిఓకు దీనిపై విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని సూచించడంతో 170 మంది కోర్టుకు వెళ్లిన రైతులకు సంబంధించిన భూముల సర్వే..

2లో...

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 7 (మనం న్యూస్):**
ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు టి.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన 15 దరఖాస్తులను స్వీకరించారు.వాటిలో 10 రెవిన్యూ శాఖ, మున్సిపాలిటీ శాఖ 4, జిల్లా పంచాయితీ అధికారి ఒకటి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు, జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేటు సూపరింటెండెంట్ రామ్మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నోటరీ డాక్యుమెంట్ల క్రమబద్దీకరణ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి, ఆగస్టు 7 (మనం న్యూస్):**
పట్టణాలలో పలు ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ద్వారా కాకుండా నోటరి డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూములలో భవనాలు నిర్మించుకున్న వాటిలో పలు సమస్యలకు దారి తీస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గమనించిందని, ఈ భూములను తగిన స్టాంప్ డ్యూటీ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకొనుటకు ప్రజలకు అవకాశం కల్పించిందని జిల్లా కలెక్టర్ టి.వినయ్ క్రిష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 84, తేది 26 జూలై 2023 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన తెలియజేస్తూ ఈ జీవో ప్రకారం రిజిస్ట్రేషన్ కాని నోటరితో ఉన్న కట్టడాల యజమానులు సంబంధిత దరఖాస్తులు మీ- సేవ ద్వారా సమర్పించాల్సి ఉంటుందని, తమ దరఖాస్తుతో పాటుగా దరఖాస్తుదారు భూమికి సంబంధించిన నోటరి పత్రం, లింక్ డాక్యుమెంట్, ఆస్థి పన్ను రశీదు, విద్యుత్ బిల్లు, నీటి పన్ను మొదలైన వాటిలో ఏదైనా ఒక సంబంధిత డాక్యుమెంట్ జతచేయవలసి ఉంటుందని తెలిపారు. ప్రజలు 125 గజాల లోపు భూములలో ఉన్న కట్టడాలకు స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఉంటుందని తెలిపారు. 125 గజాలు, అంత ఇంతకన్నా గరిష్టంగా ఉన్న వాటిపై ప్రస్తుతం మార్కెట్లో అమలులో ఉన్న స్టాంప్ డ్యూటీ చెల్లించవలసి ఉంటుందని, ఈ నోటరీ ద్వారా నిర్మించుకున్న భవనాల యజమానులు సంబంధిత దరఖాస్తులు మీ-సేవ కేంద్రాల ద్వారా సమర్పించాలని తెలియజేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు. ఈనెల 1వ తేదీ నుండి మూడు నెలల లోపు ఈ అవకాశం ఉంటుందని, ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ఆయన కోరారు.

# కాసుల కోసం.... కొర్రీలు

(మొదటి పేజీ తరువాయి)

నెంబర్‌గల భూములను పరిశీలించేందుకు రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించింది...... వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలించిన రెవెన్యూ డివిజన్ అధికారి ప్రస్తుతం సేద్యం చేస్తున్నా సూమారు 170 మంది రైతులు సీలింగ్ భూములు కావాలని, నిర్ధారించడంతో వాటి సర్వే నెంబర్ ఆధారంగా 245, 246, 202, 254, 259, 257, 258, 256, సర్వే నెంబర్ భూముల్లో సేద్యం చేస్తున్న రైతులకు సంబంధించి పట్ట భూములని తెల్చడంతో సూమారు 700 మంది ఈ సర్వే నెంబర్‌కు సంబందిన రైతులు తమకు ఆర్‌డిఓ క్లీన్ చీట్ ఇవ్వడంతో పట్ట చేయాలని, అన్నదాతలు అధికారుల చుట్టు ప్రదక్షణలు చేస్తున్న పట్టించుకోవడంలేని

### తమకు న్యాయం చేయాలిః దస్తు నాయక్ మామిళ్ల మడవ రైతు



తమ తాతల కాలం నుండి వస్తున్న 4 ఎకరాల భూమిని గత మూడు తరాలుగా సేద్యం చేసుకుంటు జీవిస్తున్నామని, ఉన్నతాధికారులు చోరువ తీసుకుని తమ భూమిని పట్టాలను చేయాలని కోరారు...

ఆవేదన వ్యక్తం చేశారు...... కోర్టును ఆశ్రయించిన 170 మందితో పాటు ఈ సర్వే నెంబర్ ప్రకారం సేద్యం చేస్తున్న అన్నదాతల భూములకూడా పట్ట

### అధికారుల చుట్టు ఎన్నిసార్లు తిరిగిన పట్టించుకోవడంలేదుః రాజేష్‌రైతు



ఆర్డీఓ సైతం తమ భూములపై సర్వే చేసి క్లీన్ చీట్ ఇచ్చిన నేటి వరకు ఆ సర్వే నెంబర్‌కు సంబంధించిన భూమిని అధికారులు పట్టాలను చేయకపోవడం ఏమిటాని ప్రశ్నిస్తున్నారు.... భూమిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాను.....

భూములేనని దీని ఆధారంగా రైతులకు పట్ట చేయవచ్చునని ఆర్‌డిఓ ఏక్వారీ రిపోర్టు ఇచ్చిన స్థానిక అధికారులు మాత్రం...

## గ్రామ, పట్టణ ప్రాంతాలలో పారిశుధ్య పనులను చేపట్టాలిః అధనపు కలెక్టర్



**సూర్యాపేట ఆగస్టు 07 మనం ప్రతినిధిః** జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాలలో పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఆమె పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వర్షకాలం కావడంతో సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని, విషజ్వరాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కళ్లకలకల కేసుల వివరాల నివేదికను అందజేయాలని, డిఎంహెచ్ఓ సంబంధిత మెడికల్ ఆఫీసర్లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని పేర్కోన్నారు. దీంతో పాటు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ విడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గోని మాట్లాడారు..... ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎన్నికల ప్రణాళికను సిద్దం చేయాలని, ఈ నెల 8 నుండి 11 వరకు రిటర్నింగ్ అధికారులు, జోనల్ నోడల్, పోలీస్ అధికారులతో ఎనికల నిర్వహాణ, విధివిధానాలపై సమావేశాలను చేపట్టనున్నట్లు తెలిపారు. మండల స్థాయి అధికారులు తహసిల్దార్, ఎంపిడిఓలు ప్రజావాణిలో పాల్గోనేటట్లు బలోపేతం చేయాలని అన్నారు. తల్లిపాల వారోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని, 15 శాఖల వారిగా శకటాలు ఏర్పాటు చేయాలని, ప్రగతి నివేధికలను అందించాలని సూచించారు. ప్రజావాణిలో భూసమస్యలపై 38, ఇతర శాఖలకు సంబంధించి 7 మొత్తం 45 ఆర్జీలు అందాయాని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీసిఈఓ సురేష్, ఆర్ డిఓ వీరబ్రహ్మాచారి, డిఆర్‌డిఓ పిడి కిరణ్, డిపిఓ యాదయ్య, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

**బాధితులకు అండగా ఉండాలిః ఎస్పీ**

ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వచ్చే ఆర్జీలపై బాధితులకు అండగా ఉంటు వారికి భరోసా కల్పించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించి పిర్యాధుదారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో మొత్తం 9 ఆర్జీలు అందాయాని పేర్కోన్నారు.

## వెలిశాలలో లేగ దూడల పంపిణి



**తిరుమలగిరి, ఆగస్టు07(మనం న్యూస్)ః** మండలంలోని వెలిశాల గ్రామంలో శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో సోమవారం పదిమంది రైతులకు లేగదూడలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ తెలంగాణలోని వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల పాడి సంపద పెంపొందించడం కోసం రైతులకు లేగదూడలను పంపిణీ చేసిమని తెలిపారు. గోమయంతో తాయారుచేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజల అనేక పండ్ల మొక్కలు జామ వాతావరణం కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్‌లో తయారు చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ రక్షించేందుకు ప్రజలు భవిష్యములుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దిసముద్రం తండ సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు రమేష్ బాస్కర్, గోశాల నిర్వాహకులు, దేవేందర్ రైతులు పాల్గొన్నారు.

## ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు పాలాభిషేకం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 07 మనం న్యూస్ః** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసినందుకు సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్‌లోని డిపోలో సిఎం కేసిఆర్, మంత్రి గుండకండ్ల జగదీష్‌రెడ్డిల చిత్రపటాలకు ఆర్టీసి సిబ్బంది పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రతను కల్పించిన ముఖ్యమంత్రి, మంత్రిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ నాగశ్రీ, ఆర్టీసీ యూనియన్ సభ్యులు సుంకర శ్రీనివాస్, బెల్లి నరసయ్య, బొజ్జ సైదులు, వెంకటయ్య, లచ్చయ్య, మేరి, మాధవి, సావిత్రి, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గోన్నారు.

## ఒక శకం ముగిసిందిః పటేల్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 07 మనం న్యూస్ః** ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక, ఉద్యమ కెరటం మృతితో ఒక శకం ముగిసిందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందడంతో ఎంతో భావోద్వేగానికి గురైయ్యానట్లు రమేష్ రెడ్డి నివాసంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఆయన మరణం పూడ్చలేని లోటని, ఆయన ఆత్మకు శాంతి కలుగాలని ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**అంబేద్కర్ విగ్రహానికి ఆర్థిక సహాయాన్ని అందించిన పటేల్**

సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామంలోని కమ్యూనిటి హాల్‌లో డా. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ. 50వేలను ఆర్థిక సహాయాన్ని తన సోదరుడు శ్రీధర్ రెడ్డి సహాకారంతో అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గోన్నారు.

## జాతీయ చేనేత దినోత్సవం




**తిరుమలగిరి, ఆగస్టు07(మనం న్యూస్)ః** జాతీయ చేనేత దినోత్సవాన్ని మండల పరిధిలోని చేనేత కాళాకారుల మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత సంఘం సమన్వయ కర్త వంగూరి బ్రహ్మం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు రూపొందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు అంత్యోదయం కార్డులు, చేనేత బీమా వయస్సు 75 సంవత్సరాల పెంపు ఆరోగ్య భద్రత కార్డులు వర్క్స్ షెడ్స్, చేనేత వస్త్రాలపై ఎటువంటి జిఎస్టీ లేకుండా అమలు నూలు అద్దకం రసాయనాలు ధరల తగ్గింపు, మగ్గాల ఆదుఫీకరణ యాల్ కొనుగోలు కొరకు పెట్టుబడి సాయం చేనేత సంఘాల వద్ద పేరకపోయిన వస్త్రాల ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, చిరంజీవి, సోమనారాయణ, రాంమ్మూర్తి ప్రసగించారు. ఈకార్యక్రమంలో తిరుమలగిరి మట్టణ పద్మశాలిసంఘం అధ్యక్షుడు గంజి ప్రవీణ్, మద్దూరి వెంకన్న, మల్లయ్య, సోమయ్య, సోమకృష్ణ, అమృతంరాజు, ఉమేష్, వెంకన్న, జయరాములు, వెంకటయ్య, కృష్ణమూర్తి, నాగరాజు, రాములు, సోమయ్య, సత్యనారాయణ, వేణు, కిరణ్, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవం

**తిరుమలగిరి, ఆగస్టు07(మనం న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవాన్ని మండల పరిధిలోని చేనేత కాళాకారుల మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా చేనేత సంఘం సమన్వయ కర్త వంగూరి బ్రహ్మం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు రూపొందించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. కార్మికులకు అంత్యోదయం కార్డులు, చేనేత బీమా వయస్సు 75 సంవత్సరాల పెంపు ఆరోగ్య భద్రత కార్డులు వర్క్స్ షెడ్స్, చేనేత వస్త్రాలపై ఎటువంటి జిఎస్టీ లేకుండా అమలు నూలు అద్దకం రసాయనాలు ధరల తగ్గింపు, మగ్గాల ఆదుఫీకరణ యాల్ కొనుగోలు కొరకు పెట్టుబడి సాయం చేనేత సంఘాల వద్ద పేరకపోయిన వస్త్రాల ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ ధాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సీనియర్ పద్మశాలి సంఘం నాయకులు మహేశ్వరం జయచందర్, చిరంజీవి, సోమనా రాయణ, రాంమ్మూర్తి ప్రసగిం చారు. ఈకార్య క్రమంలో తిరుమలగిరి మట్టణ పద్మశాలిసంఘం అధ్యక్షుడు గంజి ప్రవీణ్, మద్దూరి వెంకన్న, మల్లయ్య, సోమయ్య, సోమకృష్ణ, అమృతంరాజు, ఉమేష్, వెంకన్న, జయరాములు, వెంకటయ్య, కృష్ణమూర్తి, నాగరాజు, రాములు, సోమయ్య, సత్యానారాయణ, వేణు, కిరణ్, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## వెలిశాలలో లేగ దూడల పంపిణి



**తిరుమలగిరి, ఆగస్టు07(మనం న్యూస్):** మండలంలోని వెలిశాల గ్రామంలో శ్రీపోతన గోశాల ఆధ్వర్యంలో సోమవారం పదిమంది రైతులకు లేగదూడలను పంపిణీ చేశారు. ఈసందర్బంగా తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ తెలంగాణలోని వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల పాడి సంపద పెంపొందించడం కోసం రైతులకు లేగదూడలను పంపిణీ చేసిమని తెలిపారు. గోమయంతో తాయారుచేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజల అనేక పండ్ల మొక్కలు జామ వాతావరణం కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్‌లో తయారు చేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ రక్షించేందుకు ప్రజలు భవిష్యములుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో సిద్దిసముద్రం తండ సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు రమేష్ బాస్కర్, గోశాల నిర్వాహకులు, దేవేందర్ రైతులు పాల్గొన్నారు.

## సివిల్ ఎస్ఐగా ఎంపికైన కంచుగట్ల లైలా

**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు07(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం కుంచమర్తి గ్రామ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజుల కోడలు కంచుగట్ల లైలా ఇటీవల వెల్లడించిన ఎస్ఐ ఫలితాల్లో సీవిల్ ఎస్ఐగా ఎంపికైంది. ఈమేది శాలిగౌరారం మండలం వల్లాల గ్రామానికి చెందిన కంచుగట్ల లింగయ్య-అంజమ్మల కుమార్తె చిన్ననాటి నుంచి చదువుపై ఉన్న అసక్తితో ఆమెను ప్రోత్సహించి ఉద్యోగం వచ్చేలా కృషి చేసిన తల్లిదండ్రులకు మరియు భర్త, అత్తమామ్మాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బౌద్ధ మ్యూజియం షెడ్డు నిర్మాణం త్వరితగతినపూర్తి చేయాలి



**నాగారం, ఆగస్టు07(మనం న్యూస్):** మండలంలోని ఫణిగిరి గ్రామంలోని బౌద్ధ క్షేత్రంలో బయల్పడిన పురాతన బౌద్ధ సంపదనను పర్యాటకులు సందర్శించడానికి అనుగుణంగా మ్యూజియం ఏర్పాటు చేసేందుకు గాను ఇటీవల రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, జిల్లా కలెక్టర్‌లు విచ్చేసి మ్యూజియం స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం ఆడిషనల్ కలెక్టర్ ప్రియాంక, పంచాయతీరాజ్ డీఈ, ఏఈ ఫణిగిరి గ్రామంలోని బౌద్ధ క్షేత్రానికి విచ్చేసి స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 658లో గల 30గుంటల విస్తీర్ణంలో షెడ్డు నిర్మించడానికి పురావస్తుశాఖ వారికి పంచులల సమక్షంలో నాగారం తహసిల్దార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ హెరిటేజ్ (పురావస్తు) శాఖ డిప్యూటి డైరెక్టర్ రాములునాయక్, ఏడీ బుచ్చి, తహసిల్దార్ బ్రహ్మయ్య, ప్రసాద్, పీఆర్ డీఈ కొండయ్య, ఏఈ రవి, ఆర్ఐలు లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ జంపాల శోభరాజు, ఎర్ర యాదగిరి, ఉపసర్పంచ్ నరేష్, సర్వేర్ సాయి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య సిబ్బంది రాస్తారోకో




**ఆత్మకూర్ ఎస్ ఆగస్టు 07 మనం న్యూస్:** తమ సమస్యలను పరిష్కరించాలని, కోరుతూ గత నెలరోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదంటు గ్రామ పంచాయితీ కార్మికులు సోమవారం మండల పరిధిలోని నిమ్మికల్‌లో సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగారు. సూమారు రెండుగంటలపాటు రోడ్డుపై బైయటాయించి ఆందోళన చేపట్టడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలో మీటర్ మేర రోడ్డుపై వాహానాలు నిలిచిపోయాయి.. పారిశుధ్య కార్మికులు సమ్మెకు బిఎస్పీ, ఐఎఫ్‌టియు సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. స్థానిక ఎస్సై వెంకట్‌రెడ్డి కార్మికుల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళానని సర్ధి చెప్పడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగులుబెల్లి రాంరెడ్డి, నర్సింరెడ్డి, వెంకన్న, సైదులు, పీటర్ అంజయ్య, బిక్షం, తదిరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దరు అన్నకు ఘనమైన నివాళులు



**నడిగూడెం, ఆగస్టు07(మనం న్యూస్):** ప్రజా యుద్ధనౌక ప్రజా తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన ప్రజా గాయకుడు గద్దరు అన్న ఆకాల మృతి చెందటం బాదాకరమని హమాలిసంఘం మండల అధ్యక్షుడు మల్లెల వెంకన్న, గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు. ఎ. శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని హమాలీ సంఘం ఆధ్వర్యంలో గద్దరు చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జానీ , వెంకన్న, తిరుపతయ్య, మమేష్, ముత్యాలు, లక్ష్మయ్య, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## షీ టీం నేరాలపై అవగాహన సదస్సు



**తిరుమలగిరి ఆగస్టు 07 మనం న్యూస్:** షీ టీం నేరాలపైన పట్టణంలోని అనంతారం ఆదర్శపాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ..... షీటీం మహిళా భద్రత, 100 డయల్, సోషియల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్, సైబర్ నేరాలు, భరోసా సెంటర్ టోల్ ఫ్రీ నెం: 1930, సెల్‌ఫోన్‌తో అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. చెడు వ్యవసానాల భారీన పడకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ప్రదర్శనల ద్వారా పోలీస్ కళాబృంధం ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటీం ఎఎస్సై పాండు నాయక్, ఎల్లారెడ్డి, కిరణ్మయి, పాఠశాల ప్రిన్సిపాల్ బాలారాజు, కానిస్టేబుల్ వెంకన్న, సైదులు, ప్రసాద్, శ్రీనివాస్, మల్లయ్య, గోపయ్య, నాగార్జున, కృష్ణ, కళాబృంధం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంపదను కొల్లగొట్టేవారిని నిలదీస్తం



**తిరుమలగిరి ఆగస్టు 07 మనం న్యూస్:** నియోజకవర్గంలోని సహజ సంపదను కొల్లగొట్టే వాళ్ల ఎంతటివారినైన నిలదీస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషపంగు భాస్కర్ అన్నారు. సోమవారం తన జన్మదినం సందర్భంగా పాత తిరుమలగిరి గ్రామం నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడుతూ.... ఏలాంటి యుద్ధంలోనైన నిలబడటానికి భయపడకుండా ముందుంటానని, ఎమ్మెల్యేగా పార్టీ టికెట్ ఇచ్చినట్లెయితే అందరిని కలుపుకుని పోటీలో నిలుస్తానని తెలిపారు. ప్రజా సమేస్యలపై నిరంతరం పోరాటం చేస్తునే ఉంటానని అన్నారు. అంతకుముందు ప్రజాగాయకుడు గద్దర్‌కు నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో పత్తే పురపు విజయ్, లింగయ్య, తిరుపతి, కృష్ణ, సంజన్, తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



**పెన్‌పహాడ్ ఆగస్టు 07 మనం న్యూస్:** మండల పరిధిలోని అనంతారం గ్రామంలో సోమవారం జడ్పీటిసి మామిడి అనిత అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. దీంతో పాటుగా గర్భిణిలకు పోష్టికాహారలోపం, రక్తహీనతలను నివారించేందుకు ప్రభుత్వం కేసిఆర్ కిట్ పథకం ద్వారా రూ. 2వేలు విలువగల వస్తువులను రెండు సార్లు అందిస్తుందని అన్నారు. పిల్లలు అన్ని రకాల ఎదుగుదలకు ఈ కిట్ దోహద పడుతుందన్నారు. అంగన్‌వాడి కేంద్రాలలో ఒక్క పూట సంపూర్ణ భోజనాన్ని అందించడం జరుగుతుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి మామిడి రేవతి, గ్రామ కార్యదర్శి రాజేష్, అంగన్‌వాడి సిబ్బంది వెంకటమ్మ, మంగమ్మ, వసంత, జానీబేగం, దుర్గమ్మ, శైలజ, రేణుకా, నాగార్జున, సబిత, తదితరులు పాల్గోన్నారు.

## ఉచితంగా నల్ల నీళ్లు అని చెప్పి నీటి పన్ను వసూలు చేస్తున్న సంబంధిత సిబ్బంది :గ్రామాలలో రోడ్లు సరిగా లేక స్కూల్ మానేస్తున్న పిల్లలు:డాక్టర్ అంజి యాదవ్



**చిలుకూరు,ఆగష్టు 07మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి ఉచితం మంచినీటి నల్లను ఇస్తా అని చెప్పి మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి నల్ల వేయించింది కానీ ఆ నీటికి పన్ను వసూలు చేస్తున్నారు.గ్రామాలలో రోడ్లు సరిగా లేక మరియు బస్సు సౌకర్యాలు లేక పిల్లలని స్కూలుకి పంపియట్లేదు అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. సోమవారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండల పరిధిలోని వ ా ధ ్ వ గ ా డె ం , కొ ం డా వ ు ర ం , రామచంద్రనగర్,ఆర్లగూడెం,కటకమ్మగూడెం గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో మిషన్ భగీరథ పేరుతో నీరు ఇంటింటికి అందించి వారి వద్ద నుండి నీటి పన్నును వసూలు చేస్తున్నారని అన్నారు.నూతన వాటర్ ట్యాంకులు నిర్మాణం చేయకుండా పాత వాటర్ ట్యాంకులకే మిషన్ భగీరథ నీరు ఎక్కించడం వలన ఆ ట్యాంకులలో పాకురుచేరి నీరు కలుషితమై చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నాయని ప్రజల వాపోతున్నారని అన్నారు.కొండాపురం నుండి ఆర్లగూడెం మీదుగా కోదాడు వచ్చే రహదారి పూర్తిగా ధ్వంసమై గుంటల గుంటలుగా ఏర్పడిందని అన్నారు.ఈ ప్రాంతంలో బస్సులు రాక పిల్లలు స్కూల్ కి పోవడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు ఈ ప్రాంతాలలో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,మట్టయ్యయాదవ్,రవి,కోటయ్య,రాముడు, శివ,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,జానకి రాములు, శంకర్,నవీన్,కతిమాల వెంకన్న, చంద్రకళ,గౌతమి,కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు,ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలి లక్ష్మి,సునీత, రమణి,నవీన్ ,అభినవ్,పవన్,నందు,చంటి పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్




**మునుగోడు ఆగష్టు 07 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామ శివారులో కల్వర్టు నిర్మాణ పనులకు సోమవారం ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కొరకు బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు రైతుల అవసరాల మేరకు ఈ కల్వర్టు నిర్మాణ పనుల కోరకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సిడిపి నిధుల నుండి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు కల్వర్ట్ నిర్మాణ పనులు పూర్తి అయితే దాదాపు 5 నుండి 6 గ్రామాల రైతులకు నీరు అందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య స్థానిక సర్పంచ్ బొజ్జ సుజాత శీను ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ఎంపిటిసి పోలగోని విజయలక్ష్మి సైదులు గౌడ్ సర్పంచ్ నడింపల్లి యాదగిరి మాజీ ఎంపీపీ పోలగోని సత్యం ఇప్పర్తి మాజీ సర్పంచ్ బూడిద లింగయ్య ఉపసర్పంచ్ ఎర్ర మాద వెంకన్న నందిపాటి వెంకన్న రేవల్లి నరసింహ బొడ్డుపల్లి సత్తయ్య బొడ్డుపల్లి లింగయ్య బోయపల్లి యాదయ్య గంధం శంకర్ గంధం లింగస్వామి జాల సురేష్ దొడ్డి నాగరాజు బోయపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరెడ్డి కోటిరెడ్డికి ఘన నివాళులు



**త్రిపురారం, ఆగస్టు 7, (మనం న్యూస్):** త్రిపురారం మండలం దుగ్గేపల్లి గ్రామానికి చెందిన ముదిరెడ్డి కోటిరెడ్డి స్వర్గస్తులు అవ్వడంతో ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పూలమాల వేసినారు త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు దుగ్గేపల్లి గ్రామానికి చెందిన ముదిరెడ్డి కోటిరెడ్డి మరణించారు కావున అది తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆత్మకు భగవంతుడు శాంతి చేకూరాలని కోరుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.

ఇట్టి కార్యక్రమంలోమండల ఎంపీపీ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దనవత్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య,త్రిపురారం గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సలికంటి బాలకృష్ణ, కనగంటి మారయ్య, అంజిరెడ్డి తదితరుల పాల్గోన్నారు.

## ఆంజనేయస్వామి, కోట మైసమ్మతల్లికి ప్రత్యేక పూజలు



**త్రిపురారం, ఆగస్టు 7, (మనం న్యూస్):** బుసిరెడ్డి పాండురంగారెడ్డి కి ఎమ్మెల్యే టికెట్ రావాలని మధ్యమడుగు ఆంజనేయస్వామి, కోట మైసమ్మ పూజలు నిర్వహించారు త్రిపురారం, నిడుమనూరు యూత్ వారు బుసిరెడ్డి ఫౌండేషన్ వారు పేదవారికి చేస్తున్న ఆర్థిక సహాయాలు చదువుకొని మంచి ర్యాంక్ సాధించిన వారికి వారి పై చదువులకు సహాయాలు గవర్నమెంట్ స్కూల్ చిన్న పిల్లలకి స్కూల్ బ్యాగ్స్ మరియు పకృతి పరిరక్షణకు మొక్కల పంపిణీ రైతులకు డ్రోన్ ద్వారా పిచికారి ఇంకా మరెన్నో మంచి పనులు చేస్తున్న ఫౌండేషన్ చైర్మెన్ బుసిరెడ్డి పాండురంగ రెడ్డి కి ఎమ్మెల్యే టిక్కెట్ రావాలని మధి మాడుగు లోని శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామివారిని మరియు కోటమైసమ తల్లిని మొక్కుకునారు ఈ కార్యక్రమంలో అజయ్. అశోక్. చిరంజీవి. యశ్వంత్. జగదీష్. మహేష్.రవి. అనిల్.సైదయ పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళి

### – తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిది:కారింగుల అంజన్ గౌడ్



**కోదాడ,ఆగష్టు 07మనం న్యూస్:** బండెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఏ బండ్ల పోతవు కొడకో నైజాము సర్కరోడా అంటూ నైజాం కు వ్యతిరేకంగా పోరాడి నిలిచిన,నినదించిన,పాటతో తుటా పేల్చిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్,నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు.కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో గద్దర్ కు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ తన గళంతో దోపిడీ వర్గాల పై తన పాటల తో యుద్ధం చేసిన యోధుడు అని తాడిత,పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి ప్రయోజనాల కోసం కడవరకు పోరాడిన ఘన చరిత్ర అని ఆయనకి విప్లవ జోహారులు అంటూ నినదించారు.నేటి తరం,జర్నలిస్టులు సైతం ఆయన ఆశయ సాధనకై కృషి చేయాలని,పేదల పక్షాన పోరాటాలు కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్ణచంద్రరావు,మరికంటి లక్ష్మణ్,గంధం వెంకటనారాయణ ,కుడుముల సైదులు,చింతలపాటి సురేష్,గోపాలకృష్ణ,చెరుకుపల్లి శ్రీకాంత్, తంగేళ్లపల్లి లక్ష్మణ్,నజీర్,చీమ శేఖర్,హమూద్,మాతంగి సైదులు,సిరికొండ శ్రీను,శ్రీహరి,దినేష్,హరీష్,శీను,ఉపేందర్,రామకృష్ణ, జిలక్ష్మీనారాయణ,కొలిచలం నరేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో



**బీబీనగర్, ఆగస్టు 7, (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బయట నుంచి రాస్తారోకో నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. రాస్తారోకోలో సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు గత 33 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకుంటే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం బాలయ్య, సిలువేరు రమేష్, మంద కిరణ్ కుమార్, లింగమ్మ, కొమ్ము నరసింహ, భూపాల్, రాణి, మార్కండేయ, నవనీత, హంస, సుజాత, మల్లేష్, హేమలత, వెంకన్న గోవింద్, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందీప్



**బీబీనగర్, ఆగస్టు 7, (మనం న్యూస్) :** బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కొత్తపల్లి సందీప్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ కుంభం నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి పని చేస్తామని తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

**–దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**చింతపల్లి ఆగస్టు 7( మనం న్యూస్):** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ నియోజకవర్గంలోని 13మందికి రూ.2.60లక్షలు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు.ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ గారు ఆపద్బాంధవుడు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న ని ా య ా ని ు న ద్వి ని యో గం చే సు కో వా ల ని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు దొందేటి మల్లా రెడ్డి,కుంభం శ్రీశేలం గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్,రమావత్ కొండల్ ,పాలగోని రవీందర్ రావు,వాస్కుల కృష్ణయ్య, వెంకటేష్,శివ,మధు,తదితరులు పాల్గొన్నారు.

## వందమంది కి అన్నదానం



**త్రిపురారం, ఆగస్టు 7 మనం న్యూస్:** త్రిపురారం లో అంజనపల్లి గ్రామం లో మడుపు ఇద్దయ్య స్వర్గీయులు అయ్యారు మానవ సేవే మాధవ సేవలివందమంది కి అన్నదానం కార్యక్రమం పాండురంగారెడ్డి ఈరోజు బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యం నాగార్జున సాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం అంజనపెల్లి గ్రామంలో లి మడుపు ఇదయ్య %ం/శీ% తిరుపతయ్య కాలం చెల్లించడం జరిగినది కావున బుసిరెడ్డి ఫౌండేషన్ తరుపున అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది అదే విధంగ మన నియోజకవర్గం లో చనిపోయి ఆర్థికంగా ఇబందివున్న నిరుపేద్ద కుటుంబానికి మన బుసిరెడ్డి ఫౌండేషన్ ఎల్లపుడు అన్నదానం చేయడానికి సిద్ధం గా ఉంటుంది సహాయం కోసం సంప్రదించ వలసిన లికాంటాక్ట్ నెంబర్ 91103 62628, 9346534535 బుసిరెడ్డి ఫౌండేషన్ నాగార్జున సాగర్ నియోజకవర్గం కో – ఆర్డినేటర్ మండలి లింగయ్యలి.

## ప్రజా గాయకుడు గద్దర్ కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 7 (మనం న్యూస్):** ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడే నగేష్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, తుక్కపురం సర్పంచ్ దయ్యాల రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు కట్టేకోల హన్మంతు, బత్తిని ఉప్పలయ్య, నాగం లక్ష్మా రెడ్డి, ఏనూతల నగేష్, నోముల యాదగిరి, పాశం అనంత రెడ్డి, శ్రీనివాస్, మహేష్, గుండెగాని కిరణ్, యాస సుభాష్ రెడ్డి, దిగోజు భరత్, పైళ్ళ మహేష్ పాల్గొన్నారు.

## మర్రిగూడలో గద్దర్ కు ఘననివాళ్లి

**మర్రిగూడ,ఆగస్టు 07,మనం న్యూస్:** మండల కేంద్రంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు దళిత రత్న అవార్డు గ్రహీత నాగిళ్ల మారయ్య ఆధ్వర్యంలో, సోమవారం ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగిళ్ల మారయ్య మాట్లాడుతూ ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం చాలా బాధాకరం అని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకఒంటూ, వారు మరణించడం కళాకారులకు తీరనిలోటు అని అన్నారు. కార్యక్రమంలో బిక్షం నర్సిరెడ్డి ముత్యాలు ి కృష్ణ, కేశగోని రామచంద్రం, ఈద అభి సందేశ్, నవీన్, వాకిటి హరీష్, కొడిచర్ల అభి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను సన్మానించిన సర్పంచ్ నగేష్



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 7 (మనం న్యూస్):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గ్రామంలో కుల వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న పలువురు చేనేత కార్మికులను అభినందించి స్థానిక సర్పంచ్ జన్నాయికోడే నగేష్ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ చీరలను స్థానికత ఆధారంగా ఎక్కడి చేనేత కార్మికులకు అక్కడ బతుకమ్మ చీరల పని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా స్థానికంగా నిర్మిస్తున్న నూతన పద్మశాలి భవనమను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘము మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్, గ్రామశాఖ అధ్యక్షులు నోముల యాదగిరి, జిల్లా కార్యదర్శి సుల్తాన పురుషోత్తం, నాయకులు రచ్చ గోవర్ధన్, వంగ శ్రీనివాస్, పెంట శంకరయ్య, ఎలగ%శీ%దుల మల్లయ్య,శ్రీను,దేవదాస్,రచ్చ రమేష్, గుర్రం నర్సింహ, వంగరి బుచ్చిరాములు, అంబటి రాజు, బిర్రు శ్రీను, సుల్తాన్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## బునాదిగాని కాల్వ గండి పూడ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం : ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్



**బీబీనగర్, ఆగస్టు7, (మనం న్యూస్):** ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రాఘవపురం లక్ష్మీదేవి గ్రామాల మధ్యలో బునాది గాని కాల్వకు పడిన గండిని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నేతృత్వంలో సకాలంలో పూడ్చి రైతులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. సోమవారం ఇరిగేషన్ ఈఈ వేణుగోపాల్ తో కలిసి గండి పడిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నేటి నుంచి గల్లిపూర్చే పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ లావణ్య, ఏఈ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న దైద రవీందర్



**నకిరేకల్, ఆగస్టు 07,(మనం న్యూస్):** చిట్యాల మండలం గుండ్రా%శీ%పల్లి గ్రామం చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ డిసిసి ఉపాధ్యక్షుడు శివశెట్టి గౌరయ్య తల్లి శివశెట్టి సత్తమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ దైద రవీందర్. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల కాంగ్రెస్ నాయకులు కందాటి రమేష్ రెడ్డి,గుడిపాటి లక్ష్మీనరసింహ గుండ్రంపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపిపి బండ కృష్ణయ్య మాజీ సర్పంచ్ ఏల బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల సత్తయ్య,మత్స్యశాఖ డైరెక్టర్ అన్నయబోయిన రమేష్,మాజీ ఎంపిటిసి బండ అంజయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ రామచంద్రయ్య,ఎంపిటిసి దుబ్బాక పద్మ కుమార్ స్వామి, వార్డ్ నెంబర్ అంబాల ప్రవీణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అంజిరెడ్డి రంగారావు,బుస్సు మధుసూదన్,కామాటి లింగయ్య,రెడపాక యాదయ్య,నమ్ముల,కిరణ్ కుమార్,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష: సూపర్వైజర్ జ్ఞానేశ్వరి



**చింతపల్లి ఆగస్టు 7(మనం న్యూస్):** తల్లిపాలే పుట్టిన బిడ్డలకు శ్రీరామరక్షగా ఉపయోగపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్ఞానేశ్వరి అన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మోదుగులమల్లేపల్లి, వేంకటేశ్వర నగర్ (మాల్) రెండవ అంగన్వాడి కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఎం. మల్లేపల్లి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వసంత, బాదే పల్లి స్వప్న, పారిజాత, బక్కమ్మ , అనూష, ఎచ్ ఈ ఓ వెంకటాచారి, అమృత, ఏఎన్ఎం సరిత, ఆశా కార్యకర్తలు లావణ్య రాధిక సువర్ణ పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ మండల కమిటీ విజయవంతం చేయాలి



**పెన్‌పహా, ఆగస్టు07(మనం న్యూస్):** ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కమిటి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మండల ఇంఛార్జి పుట్టల మల్లేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు గ్రామ మండల కమిటీ సమావేశాలు నిర్వహించి కమిటీలు పునరుద్ధరించాలని తెలిపారు. ఆగస్టు10వ తేది నుండి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ మండల కమిటీ సమావేశానికి అన్ని గ్రామాలలో నుంచి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఒగ్గు నాగార్జున్, వెంకయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళ కలక రాగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- లక్షణాలు కనబడగానే డాక్టర్లను సంప్రదించాలి
- కళ్ళ కలకకు సంబంధించి చికిత్స అందుబాటులో ఉన్నది
- మనం ఇంటర్వ్యూలో డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు,
(కంటి వైద్య నిపుణులు, సివిల్ సర్జన్ )





**నల్గొండ –ఆగస్టు 7 (మనం ప్రతినిధి) :** ప్రస్తుత సీజన్లో కండ్ల కలక రావడం సాధారణం అయిపోయింది . ఇప్పుడు ప్రతిచోట కళ్ళ కలక గురించి మాట్లాడుకుంటున్నారు. కళ్ళ గనక రావడానికి కారణాలు ఏమిటి, వచ్చిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలి, కళ్ళ కలక వచ్చిన తర్వాత ఎలాంటి లక్షణాలు ఉంటాయి, నల్గొండ కు చెందిన ప్రముఖ కంటి వైద్యులు డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు ఐస్ స్పెషలిస్టు,సివిల్ సర్జన్ ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**1 ప్రశ్న: కళ్ళ కలక రావడానికి కారణాలు ఏమిటి?**

జవాబు: భారీ వర్షాలు కురిసినప్పుడు వరదల కారణంగా వ్యర్థాలతో బ్యాక్టీరియా, వైరస్లు ప్రబలి రసాయనిక వ్యర్థాలతో కలుషితమై వాతావరణ మార్పులు చెంది విషవాయువులు గాలిలో కలిసి ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తుంది. ఎడినో వైరస్ వలన కళ్ళ కలక అనేది వస్తుంది. దీనినే పింక్ ఐ ( కళ్ళ కలక ) కూడా అంటారు. ఇది ఒక అంటువ్యాధి ఒకరి నుండి ఒకరికి వస్తుంది. వయసుతో సంబంధం లేకుండా ఎవరికైనా ఈ కండ్ల కలక అనేది వస్తూ ఉంటుంది. కళ్ళలో ఉన్న తెల్లటి పొర మీద ఈ కళ్ళ కలక వస్తూ ఉంటుంది.

**2 ప్రశ్న: కళ్ళ కలక వచ్చినప్పుడు ఉండే లక్షణాలు ఏమిటి?**

జవాబు:: కళ్ళ కలక వచ్చినప్పుడు కళ్ళు ఎర్రగా అవుతాయి. కళ్ళలో నుండి నీరు రావడం ఊసు రావడం వంటివి జరుగుతూ ఉంటాయి.కండ్లు లో వాపు రావడం, నొప్పులు రావడం వంటివి జరుగుతూ ఉంటాయి. కొద్దిగా జ్వరం కూడా వచ్చినట్టు అనిపిస్తూ ఉంటుంది. ఇలా వచ్చినప్పుడు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

**3 ప్రశ్న: కళ్ళ కలక నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి?**

జవాబు:: కళ్ళ కలక వచ్చిందని తెలిసిన వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ను సంప్రదించాలి. కళ్ళ కాలక వచ్చినవారు నల్లటి అద్దాలు ధరిస్తే మంచిది. కండ్ల కలక వచ్చిన వారు ఇతరులతో భౌతిక దూరం పాటించాలి. ఒకే ఇంట్లో ఉండే వారందరూ కూడా సభ్యులు టవల్స్ గాని ఇతర వస్తువులుగాని ఒకరిది ఒకరు వాడడం మంచిది కాదు. ఇంటిని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కళ్ళ కలక వచ్చినవారు చల్లటి నీళ్లతో అప్పుడప్పుడు కళ్ళను కడుక్కోవాలి. లూబ్రికేషన్ డ్రాప్స్, యాంటీ బెటిక్ డ్రాప్స్వాడడం చేస్తుండాలి. కళ్ళలో వాపు మరియు నొప్పులు ఏమైనా ఉంటే పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను వాడాలి.

**4 ప్రశ్న: ప్రస్తుత పరిస్థితుల్లో కండ్ల కలక రానివారు. ఎలాంటి జాగ్రత్త తీసుకోవాలి.**

జవాబు::: ప్రస్తుతం చాలామందికి కళ్ళ కలక వస్తూ ఉన్నది. మానవుల్లో ఉన్న జ్ఞానేంద్రియాల లో కళ్ళు చాలా ముఖ్యమైనవి అందుకే మన పెద్దలు చెప్పారు సర్వేంద్రియానం నయనం ప్రధానం అని చెప్పారు. కళ్ళ కళక వచ్చినవారు మన చుట్టూ ఉంటే వారితో మనం కొద్దిగా జాగ్రత్తగా ఉండాలి. భౌతిక దూరం పాటిస్తూ ఉండాలి. వారితో తరచుగా కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడడం.. చేతులు కలపడం వంటివి చేయవద్దు. వారు ఒకవేళ మనకు తారసపడిన వెంటనే చేతులను సబ్బుతో కడుక్కోవాలి. శానిటైజర్ వాడినా కూడా మంచిదే. జాగ్రత్తలు పాటిస్తే మనకు ఏమి కాదు. కండ్ల కలగా వచ్చినవారు ఒక వారం రోజులు వరకు ఇంటికి పరిమితమై ఉండాలి. తరచుగా బయటికి వెళ్లడం తిరగడం చేస్తే తొందరగా తగ్గే అవకాశం తక్కువగా ఉంటుంది. మనము ఈ అందమైన ప్రపంచాన్ని చూస్తున్నది కళ్ళతో మాత్రమే కాబట్టి కళ్ళను కాపాడుకోవడానికి ఎవరికివారు గట్టి ప్రయత్నం చేయాలి. కళ్ళు లేని వారిని అడిగితే తెలుస్తుంది కంటి విలువ అనేది. ప్రస్తుత పరిస్థితుల్లో చాలామందికి కండ్లకాలకు వస్తుంది గనుక రానివారు కూడా జన సమూహంలో ఉన్నప్పుడు కొద్దిగా జాగ్రత్తలు పాటిస్తే మంచిది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో పనిచేసే వారు కూడా భౌతిక దూరం పాటిస్తూ జాగ్రత్తలు వహించాలి. పిల్లలకు కళ్ళ కలగ వచ్చినప్పుడు తల్లిదండ్రులు వారిని స్కూలుకు పంపకుండా ఇంటికి పరిమితం చేస్తే మంచిది. డాక్టర్ల సూచనలు,సలహాలు తీసుకొని ముందుకెళ్తే బాగుంటుంది .

## ఘనంగా చేనేత కార్యక్రమం



**చింతపల్లి, ఆగస్టు 7(మనం న్యూస్):** చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వరనగర్ (మాల్) శివ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 9వ అంతర్జాతీయ చేనేత కార్యక్రమం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ మేరకు స్వతంత్ర సమరయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పద్మశాలి సభ్యులు పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. చేనేత కళాకారులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాస భాస్కర్, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మునగపాటి సత్యనారాయణ, దేవస్థాన కమిటీ చైర్మన్ పున్న సత్యనారాయణ, అన్నదాన కమిటీ చైర్మన్ గంజి శ్రీనివాస్, దువ్వ మల్లయ్య, రావిరాల శ్రీనివాస్, మస్న సత్యనారాయణ, జిల్ల జగదీష్, కర్నాటి గణేష్, రావిరాల మధు, సాంబారు శ్రీనివాస్, చెరుకు రమేష్, రామకృష్ణ, అంకం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



**చండూరు –ఆగస్టు 7 (మనం న్యూస్ ) :** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో సోమవారం రోజున అంగన్వాడీ కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనంత గిరిధర్–మంగమ్మ హాజరై మాట్లాడుతూ... పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు ఇవ్వాలని బిడ్డకు మొదటి టీకా అదే అని అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తెలియపరిచారు. అంగన్వాడీ టీచర్లు శోభ, కళమ్మ, ఆశ వర్కర్ జయమ్మ పాల్గొన్నారు.

## సిఐటియు చండూరు నూతన మండల కన్వీనర్ గా జెర్రిపోతుల ధనంజయ గౌడ్



**చండూరు, ఆగస్టు 7 (మనం న్యూస్ )**

సిఐటియు చండూరు మండల నూతన కన్వీనర్ గా జెర్రిపోతుల ధనంజయ గౌడ్ చండూరు మండల సిఐటియు జనరల్ బాడీ సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తానని, కార్మికుల హక్కుల కోసం, సిఐటియును బలోపేతం చేయడమే తమ లక్ష్యమని అన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మితమైన ప్రభుత్వ రంగ సంస్థలనుస్వదేశీ,విదేశీ కార్పోరేట్ శక్తులుగా అప్పనంగా ధారా దత్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

# కొలువుల సాధనకు కేరాఫ్

- ఎన్ బీ ఆర్ ఫౌండేషన్..! - ఏఆర్ ఎస్ఐగా సెలెక్టయిన సతీష్..!




**మిర్యాలగూడ ఆగస్టు 07 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న ప్రభుత్వ నోటికేషన్లలో జాబ్ లను సాధించేందుకు ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్లమోతు సిద్ధార్థ పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఎన్ బీ ఆర్ శిక్షణ కేంద్రం మిర్యాలగూడ నియోజకవర్గంలోని పేద వర్గాలకు చెందిన యువత కొలువులను సాధించేందుకు కేరాఫ్ గా మారింది. ఈనెల 6వ తేదీన విడుదలైన ఎస్ఐ ఫలితాల్లో ఏఆర్ ఎస్ఐగా సెలక్టయిన ఖమ్మం పాటి సతీష్ ను స్థానికులు అభినందించారు. మిర్యాలగూడ ప్రాంతంలోని నిరుపేద యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలని గత కొన్నేళ్లుగా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తూ పోటీ పరీక్షలకు ఫ్రీ కోచింగ్ ను ఇస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇక్కడ శిక్షణ పొందిన పలువురు గతంలో వీఆర్వోలుగా, ఎస్ఐ లు, ఇతర ప్రభుత్వ విభాగాల్లో పోస్టులను సాధించారు. తాజాగా ఎన్ బీ ఆర్ ఫౌండేషన్ శిక్షణ కేంద్రంలో కోచింగ్ తీసుకున్న సతీష్ తాజాగా విడుదలైన ఎస్సై ఫలితాల్లో ఏఆర్ ఎస్ఐ గా ఎంపిక కావడంపై హర్షం వ్యక్తమవుతోంది. ఓవైపు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచనల మేరకు ఆపదలో అక్కరలో ఉన్న వారికి తన వద్దకు స్వయంగా వెళ్లిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తూ మరోవైపు జాబ్ బిజీ లో ఉన్నప్పటికీ , ఈ ప్రాంత యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాల్లన్న ఆకాంక్షతో ఎన్ బీ ఆర్ ఫౌండర్ నల్లమోతు సిద్ధార్థ నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రం పేద వర్గాల జీవితాలను పూర్తిగా మార్చేస్తోంది. కుటుంబంలో ఒక్కరికైన ప్రభుత్వ జాబ్ వస్తే ఆ ఫ్యామిలీ ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధిస్తుందన్న దృఢమైన నమ్మకాన్ని కలిగిన సిద్ధార్థ ఎంత బిజీగా ఉన్నప్పటికీ శిక్షణ కేంద్రాన్ని రన్ చేస్తున్నట్లు ఎన్ బీఆర్ ఫౌండేషన్ సభ్యులు చెబుతున్నారు.

## ఎమ్మెల్యే గొంగడి సునితపై ఆరోపణలు చేస్తే పురుగుల పడిపోతారు



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 7 (మనం న్యూస్):** దళితబంధు విషయంలో మొర్పిర్యాలలో అవినీతి జరిగిందని, ఎమ్మెల్యే హస్తం ఉందని కొందరు ఆరోపణలు చేస్తున్నారని మాజీ జెడ్పీటీసీ సభ్యులు ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపీపీ ప్రతి కంఠం హేమలత రాజు అన్నారు. మొర్పిర్యాల గ్రామం మాడల్ గా తీసుకొని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ముందుకు పోతున్నారని, అంతేకాకుండా ఆత్మకూరు మండలాన్ని అభివృద్ధి పథం వైపు నడపాలని ఎన్నో పనులు మంజూరి చేయిస్తున్నారని, ఇటీవల స్వంత నిధులతో బునాదిగాని కాలువ మిగిలిన పనులు పూర్తి చేసి గోదావరి నీరు తెప్పించుటకు ప్రయత్నం చేస్తున్నారని, అభివృద్ధి పనులు చేస్తుంటే చూసి ఓర్వలేక కొందరు స్వార్థపరులు చేసే ఆరోపణలు ఖండిస్తున్నామని అన్నారు.

# చిన్నారులకు 'ఆకలి' పరీక్షలు

**– పోషకాహార లోపమే ప్రధాన కారణం..**
**–సమస్యలున్న వారిని ఎన్ఆర్సీకి తరలిస్తారు.**
**–కొత్తనందికొండ గ్రామలో చిన్నారులకు ఆకలి నిర్దారణ పరీక్షలు**

**అడవిదేవులపల్లి, ఆగస్టు 7, (మనం న్యూస్ ):** చిన్నారులకు ఆకలి పరీక్షలు(హంగర్ టెస్ట్) నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిది. చిన్నారుల్లో చాలా వరకు వయసుకు తగ్గట్లు పెరగడం లేదు. ఎత్తుకు తగ్గ బరువు ఉండడం లేదు(స్టంటింగ్). ఎదుగుదలలోనూ లోపాలు, బక్కపలచగా ఉండడం వంటి సమస్యలు ఉన్నాయి. చాలా మంది చిన్నారులు రక్తహీనతతో బాధపడుతున్నారని తేలింది. దీంతో ప్రభుత్వం ఈ కేటగిరీలో ఉండే చిన్నారులకు ఆకలి నిర్దరణ పరీక్ష లు నిర్వహి%శీ%చాలని సబంధిత శాఖలను ఆదేశించిది . ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ, మహిళాశిశు సంక్షమ శాఖ సంయుక్త కార్యాచరణకు సిద్ధమయ్యాయి.

**ఆకలి పరీక్ష అంటే**

ఐదేళ్లలోపు చిన్నారుల్లో స్టంటింగ్, వెస్టెడ్, అండర్‌వెయిట్ సమస్యల నివారణకు ఆకలి పరీక్షలను నిర్వహిస్తారు. ఈ బాధ్యతలను అంగన్వాడీ టీచర్లకు అప్పగిస్తారు. ఈ పరీక్షలో చిన్నారులకు రెండు గంటల పాటు ఎలాంటి ఆహారం ఇవ్వకుండా పర్యవేక్షణలో పెడతారు. ఆ తర్వాత ఆహారం అందిస్తారు. అప్పుడు చిన్నారులు గబగబా తింటే.. వారిలో ఎలాంటి శారీరక లోపం లేదని అర్థం. ఒకవేళ ఆ ఆహారాన్ని సరిగ్గా తినలేకపోతే.. లోపం ఉన్నట్లు నిర్ధారిస్తారు. ఆకలి పరీక్షలో ఫెయిలైన చిన్నారులను సివియర్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్(శామ్), మోడరేట్ అక్యూట్ మాల్‌న్యూట్రిషియన్(మామ్) అనే కేటగిరీలుగా విభజిస్తారు. ప్రతి జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్న న్యూట్రిషియన్ రిహాబిలిటేషన్ సెంటర్(ఎన్ఆర్సీ)కి ఇలాంటి వారిని పంపుతారు. అక్కడి వైద్యుల సలహాల మేరకు పోషకాలకు సంబంధించిన ఔషధాలు ఇస్తారు. డీవార్మింగ్ చేస్తారు.



**–కొత్తనందికొండ గ్రామలో చిన్నారులకు ఆకలి నిర్దారణ పరీక్షలు**

లోపపోషణకు గురైన పిల్లలకు ఐసిడిఎస్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సంయుక్తముగా ఆకలి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నామని మండలం ఐసీడీస్ సూపర్ వైజర్ నాగమణి తెలిపారు.నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 0నుండి5సంవత్సరాల పిల్లలు బరువుకు తగిన ఎత్తు మరియు జబ్బ చుట్టుకొలతలను తీసి వారి యొక్క ఆరోగ్య స్థితిని గుర్తించి అతి తీవ్ర లోపపోషణకు గురి అయిన పిల్లలకు ఆకలి నిర్ధారణ పరీక్ష నిర్వహి%శీ%చాలని , ఆకలి పరీక్షలో ఫెయిల్ అయిన పిల్లలను జిల్లా కేంద్రంలో గల కి రెఫర్ చేయాలని సూచించినారని అన్నారు . కావున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని కొత్తనందికొండ గ్రామపంచాయతీ ఒకటవ అంగన్వాడి కేంద్రం నందు మండల వైద్యాధికారులు చిన్నారులకు ఆకలి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. 5సవత్సరాల పిల్లలలో ఆరోగ్య స్థితిని గుర్తించి తీవ్ర లోప పోషణ లో ఉన్న పిల్లలకు మండల వైద్యాధికారి ఉపేందర్ సమక్షంలో ఆకలి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినారు. తదనాంతరం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



కల్పించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామావత్ బాలు నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, షాహిద్, యం.యాల్.హెచ్.వి బేబీ,అంగన్వాడీ టీచర్స్ కే మాధవి,ఆర్ వినోజ, ఆశవర్కర్ యం. నాగమణి, గర్భిణీ స్త్రీలు బాలింతలు కిషోర్.బాలికలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## గుర్తుతెలియని వృద్ధురాలి మృతి



**బీబీనగర్, ఆగస్టు7, (మనం న్యూస్):** బిక్షాటన చేసుకునే ఓ గుర్తు తెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ యుగేందర్ గౌడ్ తెలిపారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 60 సంవత్సరాలు గల ఓ వృద్ధురాలు మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ముందు సోమవారం ఉదయం ఒంటి గంట సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. ఇట్టి సంఘటనను గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం చేరవేయడంతో 108 అంబులెన్స్ లో భువనగిరిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. రెవెన్యూ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై2 అమర్ సింగ్ పేర్కొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి:డాక్టర్ అంజి యాదవ్

**కోదాడ,ఆగష్టు 07మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్కర్స్ విభాగాన్ని ప్రవేశపెట్టి వారిని అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తుందని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. గత 33 రోజులుగా కోదాడ పట్టణ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయంలో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరం వద్దకు వెళ్లి వారికి మద్దతు తెలిపిన డాక్టర్ అంజి యాదవ్. అనంతరం కార్మికుల కు ఒకరోజు భోజనాన్ని ఏర్పాటు చేసుకోమని 5000 రూపాయలు కార్మికులకు అందించిన డాక్టర్ అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలోని గ్రామపంచాయతీ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేయాలి వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని అన్నారు. పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ ను 19,000 వేల రూపాయల వేతనంగా చెల్లించాలి ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600,పంపు ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19500 నిర్ణయించాలి కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలి జీవో నెంబర్ 51ని సవరించాలని అన్నారు.మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరీలన్నిటిని యధావిధిగా కొనసాగించాలి విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షలు నష్టపరిహారాన్ని ప్రభుత్వమే ఇవ్వాలి దీని అమలు పోస్ట్ ఆఫీస్ బీమా పథకం ద్వారా చెల్లించాలి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలని అన్నారు. గ్రామపంచాయతీలలో ఆదాయం ఉన్నచోట వేతనాల పెంపుకు అనుమతినివ్వాలి 2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రతిపాదికన కార్మికుల్ని తీసుకోవాలి ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచాలి ప్రమాద బీమా గ్రాట్యుటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి.ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలి వారాంతపు సెలవులు పండుగ సెలవులు జాతీయ అర్జిత సెలవు దినాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది బాలబోయినలింగయ్య,రాధాకృష్ణ,ముత్తయ్య,కరీమ్,కొండలు,రామారావు,సైదా,చందు,బాబు,సైదులు, నాగయ్య,ముత్తయ్య మంగమ్మ వీరబాబు,నాయకులు రాజశేఖర్ నాయుడు దేశినేని, వెంకటేష్ బాబు, వెంకన్న అయ్యప్ప నవీన్ అప్పారావు మల్లేష్ గోపి తదితరులు పాల్గొన్నారు.



## సత్తా చాటిన విద్యార్థిని ఎస్సైగా నియామకం..సమత రెడ్డి



**మాడుగులపల్లి, ఆగష్టు 07 (మనం న్యూస్) :** తెలంగాణలో ఎస్సై, ఏఎస్ఐ పోస్టుల ఫైనల్ రిజల్ట్స్ ను విడుదల చేశారు . పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా వివిధ విభాగాలలో ఎస్ ఐ ఏ ఎస్ ఐ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ నియామక మండలి ఆగస్టు 6న ఆదివారం విడుదల చేసింది .అందులో భాగంగా నల్గొం డ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రం దొడ్డల వారి గూడెంనాకి చెం దిన సమత రెడ్డి తెలంగాణ ప్రభు త్వం వెల్లడించిన ఎస్సై ఫలితాలలో విజయం సాధించింది. అతి చిన్న వయసులో ఎస్సైగా నియమకం కావ డం చాలా సంతోషకరమైన విషయం అని తల్లిదండ్రులు లింగారెడ్డి స్వరూ ప మరియు గ్రామ ప్రజలు ఎంతో గర్వకారణం అని హర్షం వ్యక్తం చేశారు.

## ఆయిల్ పామ్ సాగుతూనే రైతుల ఆర్థికాభివృద్ధి

**– రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి**

**మోత్కూర్, ఆగష్టు 07మనం న్యూస్:** ఆయిల్ పామ్ సాగుతోనే రైతుల ఆర్థిక



అభివృద్ధి సాధ్యం అని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు ఈ సందర్భంగా మోత్కూరు మండల రైతుబందు సమితి అధ్యక్షులు కొండ సోంమల్లు వ్యవసాయ క్షేత్రంలో మూడు ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మొదటి మొక్కను నాటరు అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని రైతులు ఆయిల్ సాగువైపు రావాలన్నారు.ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడాని అనువైన సమయం కాబట్టి రైతులు డ్రిప్ సర్వేలు చేయించుకోవాలన్నారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శ్రమ తక్కువగా ఉండి అధిక ఆదయనిచ్చే పంటల వైపు రైతులు అడుగులు వేయాలి అలా చేసినప్పుడే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు.అలాంటి వాటిలో ముఖ్యమైన పంట ఆయిల్ పామ్ సాగు దీనిలో శ్రమ తక్కువగా ఉంటుంది కూలీల అవసరం పెద్దగా ఉండదు అలాగే చీడపీడల బెడద కూడా ఉండదు పండించినటువంటి పంటను అమ్మటానికి దళారీ వ్యవస్థ ఉండదు ఆయిల్ ఫెడ్ సంస్థ నే కొనుగోలు చేస్తుంది దానితోపాటు పంటను ఫ్యాక్టరీ దగ్గరకు తీసుకువెళ్లేందుకు రవాణా ఖర్చులు కూడా ఇవ్వటం జరిగింది కావున రైతులందరూ ఆయిల్ పామ్ సాగువైపు దృష్టి పెట్టాలని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి,కంది ఇతరతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు ముందుగానే డ్రిప్ మరియు మొక్కలకు డిడి లు కట్టి సిద్దంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షుడు పోన్నెబోయిన రమేష్, అడ్డగూడూరు మండల రైతుబందు సమితి అధ్యక్షుడు తీపిరెడ్డి మేఘారెడ్డి,ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్,హార్టికల్చర్ అధికారి నసీమ, ఏ ఈ ఓ అశోక్ కుమార్,ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి మమత,రైతులు లెంకల వేణు, రాంరెడ్డి,కన్నెబోయిన లింగం,బొడిగే శ్రీను తదితరులున్నారు.

## ఎస్సైగా ఎంపికైన సతీష్



**వేములపల్లి ఆగస్టు 7 ( మనం న్యూస్):** మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన కన్నెబోయిన సతీష్ సివిల్ ఎస్సైగా ఎంపికయ్యారు. ఆదివారం విడుదల చేసిన ఎస్సై ఫలితాల్లో 264 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 46వ ర్యాంకును కైవసం చేసుకుని ఓపెన్ కేటగిరీలో సివిల్ ఎస్సైగా ఎంపికయ్యారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన సతీష్ తండ్రి రమేష్ సుతారి మేస్త్రి కాగా తల్లి నాగమ్మ కూలి పని చేసుకుంటూ సతీష్ ని చదివించారు. పదవ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదివిన సతీష్ ప్రస్తుతం హైదరాబాదులో డిగ్రీ పూర్తి చేసి తొలి ప్రయత్నంలోనే ఎస్సై ఉద్యోగం సాధించటం పట్ల తల్లిదండ్రులతో పాటు తన స్నేహితులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలనీ సామూహిక విజ్ఞప్తులు

**- 2వ ఏఎన్ఎంల బాదలు పట్టించుకొండి**
**- ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్**

**నల్గొండ- ఆగస్టు 7 (మనం ప్రతినిధి ) :** రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈరోజు నల్గొండ కలక్టర్ గారికి జిల్లాలోని వందలాది మంది 2వ %ూచీవీ% లు ఎవరికి వారే వ్యక్తిగతంగా (సామూహిక విజ్ఞాపన) పత్రాలు సమర్పించడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్యాలయం ముందు నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిలి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ %ూచీవీ% లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. రెండవ %ూచీవీ% ల బాధలు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకొని వెంటనే వారిని పర్మనెంట్ చేయాలని దేవేందర్ రెడ్డి కోరారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఏఎన్ఎం ల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. చేసే పని ఒకే విధానమైనప్పుడు వేతనాల వ్యత్యాసం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కానీ రెండవ ఏఎన్ఎంలకు అది అమలుకావటం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వారికి వచ్చే జీతం ఏమాత్రం సరిపోవట్లేదు అని అన్నారు రాష్ట్రంలో దాదాపు 4,000 మంది పనిచేస్తున్నారు వారందరినీ పర్మినెంట్ చేయకుండా మళ్లీ కొత్త నోటిఫికేషన్ వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2018 నోటిఫికేషన్30 శాతం వెయిటేజ్ ఇచ్చిన ప్రభుత్వం 2023 నోటిఫికేషన్లు 20 శాతం ఇచ్చి



ఏఎన్ఎంలకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు వయసు అనుభవం పెరుగుతుంటే వెయిటేజ్ పెరగాలి తప్ప తగ్గడం ఏంటని అన్నారు. మళ్ళీ ఎగ్జామ్ రాస్తే మెరిట్ ప్రకారం ఉద్యోగాలు ఇస్తామనీ చెప్పడం న్యాయం కాదని తక్షణమే ప్రస్తుతం పని చేస్తున్నా %ఖఎఎ% లను రెగ్యులర్ చేయాలని దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కొరారు. జిల్లా కలక్టర్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు లిబి అరుణ, సరళ,బి నాగమణి ,వసంత, వి ఉమారాణి, %% శోభా రాణీ ,జే లలిత, ఏం పార్వతి,పి రత్నకుమారి, జీ పుష్ప %ఎష్ట్ర% చంద్రకళ, అండమ్మ, గీత,%ఎష్ట్ర% అండాలు, టి మంజుల,సరిత,కే సాలమ్మ,వి ,ఎస్ కృపా, కే అండమ్మలి, తదితరులు పాల్గొన్నారు.

# మచ్చ లేని కుటుంబం గొంగిడి మహేందర్ రెడ్డి కుటుంబం

## ఖబర్ధార్ బిర్లా ఐలయ్య...

**- బి ఆర్ స్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**

**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 7 (మనం న్యూస్) :** ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నలబై సంవత్సరాల రాజకీయ ప్రస్థానంలో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా, ఎంపీపీ గా యాదగిరి గుట్ట ప్రజల మన్ననలతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం తో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రతినిత్యం నియోజకవర్గ అభివృద్ధి కి పాటుపడుతున్న మచ్చ లేని గొప్ప వ్యక్తీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బిసుచందర్ గౌడ్ అన్నారు. మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు పథకం లో భాగంగా ఆర్థికంగా వెనకబడిన దళిత కుటుంబాల్లో వెలుగులు నింపి వారిని ఆర్థికంగా ఎదగాలని ఆలోచించి ఆత్మకూర్(ఎం)మండలంలోని మోరిపిరాల గ్రామంలో దళితులకు దళితబంధు ని పార్టీలకు అతీతంగా పంపిణీ చేయడం జరిగింది. అలాంటి మా ఎమ్మెల్యే వారిదగ్గర డబ్బులు తీసుకున్నారని చిల్లర ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, గతంలో మండలంలోని రైతులకు ట్రాక్టర్ లు ఇచ్చిన ఘనత, ఎక్కడ కూడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నియోజకవర్గంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న గొప్ప ఉద్యమ నాయకురాలని, దళిత బంధు విషయంలో ఏ నాయకుడు అయిన, ఏ అధికారి అయిన ఒక్క రూపాయి డబ్బులు అడిగితే చెప్పుతీసుకొని కొట్టండి అని బహిరంగంగా చెప్పిన నాయకురాలు, నియోజకవర్గ ప్రజల కోసం యాబై ఏడూ లక్షల రూపాయాలతో వారి సొంత డబ్బులతో బునాది గాని కాలువ పనులను చేయించడం జరిగిందని అన్నారు. ఆత్మకూర్(ఎం) మండలంలో ని మిగతా గ్రామాల దళితులకు మరో విడత దళిత బంధు పథకం రాకుండా



అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకుడు బిర్లా ఐలయ్యకు వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారని, మా ఎమ్మెల్యే దళితుల దగ్గర డబ్బులు తీసుకోలేదు అనే విషయం పైన ఎక్కడైన ప్రమాణం చేయడానికి సిద్ధం అని, రియల్ ఎస్టేట్ వ్యాపారం లో ఎంతో మందిని మోసం చేసి వాళ్ళ ఉసురు పోసుకున్న బిర్లా ఐలయ్య మీరు, మచ్చ లేని ,స్వార్థం లేని పార్టీలకు అతీతంగా, ఎంతో నిజాయితీ గా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందిస్తున్న ఎమ్మెల్యే గురించి ఇంకొక్క మాట తప్పుగా మాట్లాడిన ఖబర్ధార్ బిర్లా ఐలయ్య అని హెచ్చరించారు. సోమవారం మోరిపిరాల లో దళిత బంధు తీసుకున్న లబ్ధిదారులు మీడియా ముకంగా మేము ఎమ్మెల్యేకు ఒక్క రూపాయి కూడా డబ్బులు ఇవ్వలేదని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంజల వెంకటేష్, లాగ్గని రమేష్, యాస ఇంద్రారెడ్డి, కోరే భిక్షపతి, ఉప్పలయ్య, గడ్డం దశరథ, బాను ప్రకాష్, తిరుమల రెడ్డి, మేడే శ్రీనివాస్, నర్సింహ రెడ్డి, కాలే మల్లేష్,గజ్జెల్లి శంకర్, పర్వతాలు,బూడిద శేఖర్,అజీమ్, పరుశారములు, మహేష్, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అరూర్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు సమావేశం

**వలిగొండ, ఆగస్టు 7 (మనం న్యూస్):**

వలిగొండ మండలంలోని ఆరూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నియోజకవర్గం సీనియర్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో పటిష్టంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీదే విజయం అని అన్నారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షునిగా బుర్ర నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పోత్నక్ ప్రమోద్ కుమార్, కసుబ శ్రీనివాసరావు, బడుగు సత్యనారాయణ, తుమ్మల యుగంధర్ రెడ్డి, గుండు దానయ్య, బద్దం సంజీవరెడ్డి గూడూరు వెంకట్ట్ రెడ్డి, పబ్బు శ్రీనివాస్ సామ రాంరెడ్డి, బెలిదే శ్రీనివాస్, వాకిటి అనంతరెడ్డి, ఆరూరి నరసింహా, వనగంటి రమేష్



తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైగా ఎంపికైన తేజస్విని



**వేములపల్లి ఆగస్టు7( మనం న్యూస్):** వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన అంకెపాక తేజస్విని సివిల్ ఎస్సైగా ఎంపికైంది. తేజస్విని తండ్రి అంకెపాక బాబు సుతారి మేస్త్రి కాగా తల్లి రాణి వివో ఏ గా పనిచేస్తుంది. తేజస్విని గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే 10వ తరగతి వరకు విద్యను అభ్యసించి ప్రస్తుతం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ చేస్తుంది. దళిత కుటుంబంలో పుట్టిన తేజస్విని ప్రభుత్వ పాఠశాలలో చదివి పట్టుదలతో ఎస్సై ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తపరిచారు.

# ఇండ్ల మధ్యన మురికి నీళ్ళు నిల్వకుండా చూడండి

**- అధికారులు తక్షణమే స్పందించి మురికి కాలువలు సిసి రోడ్లు నిర్మించాలి**
**-యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్**



**మోత్కూర్, ఆగస్టు7( మనం న్యూస్):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అక్షర స్కూల్ పక్కన నివాసం ఉండే ఇళ్ళ మధ్యన మురికి నీళ్ళు రాకుండా మురికి కాలువ నిర్మాణం చెయ్యాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్ అన్నారు. ఎస్సీ కాలనీ అక్షర స్కూల్ పక్కన నివాసం ఉండే వారి ఇళ్ల మధ్య ఎలాంటి నిర్మాణం లేక పోవటంతో మురికి నీళ్ళు ఇళ్లల్లోకి ప్రవేశించి దోమలు, ఈగలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని. ఈ మురికి నీళ్ళు వెళ్ళడానికి కాల్వ నిర్మాణం లేక నీళ్ళు మా ఇళ్ళ మధ్యలోని నిలిచి అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు.సాయంత్రం ఐదు దాటితే ఇంటి తలుపులు మూసి ఉంచుకోవడమే దిక్కు అని వాపోయారు. అధికారులు తక్షణమే స్పందించి మురికి కాలువను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో మందుల లింగయ్య,కురెళ్ల రమేష్,అవిలమ్మ,మైసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమానికి తొలి పొద్దు



**మోత్కూర్, ఆగస్టు7( మనం న్యూస్):**

ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం విప్లవోద్యమానికి తీరని లోటని సాహితీ సంస్థ అధ్యక్షులు దేవినేని అరవింద రాయుడు అన్నారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో జరిగిన సంతాప కార్యక్రమంలో గద్దర్ మృతికి సంతాపం తెలియజేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మాట పాట ద్వారా సాంస్కృతికఉద్యమానికి ఊపిరిలూది ప్రజలను చైతన్యం చేశారని అన్నారు.గద్దర్ పాట పీడిత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజా భారతి ప్రధాన కార్యదర్శి గుమిడెల్లి వెంకన్న, కోశాధికారి గాదె వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్యులు బోల్ల హనుమంతు , కాంబోజు మహేందర్ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ. రాంప్రసాద్ భయ్యని రాజు ,తొర్ర ఉప్పలయ్య ,కురెళ్ళ యాక స్వామి ,ఎస్ వెంకటేశ్వర్లు ,మామిడాల యాకేష్ ,సజ్జనం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# 4 లక్షల మందికి గృహలక్ష్మి.. నిబంధనలు ఎలా ఉండనున్నాయి

**మాడుగులపల్లి ఆగస్టు 7 ( మనం న్యూస్ ) :** సొంత జాగాలో ఇల్లు కట్టుకునేందుకు తెలంగాణ సర్కార్ సరికొత్త పథకాన్ని ప్రకటించింది. 4 లక్షల మందికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించింది. అయితే రేపోమాపో నిబంధనలు విడుదలయ్యే అవకాశం ఉంది. మరోవైపు ప్రభుత్వ ప్రకటనతో ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు టైం దగ్గర పడటంతో కీలక హామీలపై ఫోకస్ పెంచే పనిలో పడింది బీఆర్ఎస్ సర్కార్. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై చాలా మంది బోలేడు ఆశలు పెట్టుకున్నప్పటికీ... అలా జరగలేదు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాల విషయంలో ప్రభుత్వ అంచనాలు తప్పినట్లు అయింది. ఈ క్రమంలో సొంత జాగ ఉన్న వారికి ఆర్థిక సాయం అందించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు గతడాదే ఈ అంశంపై సీఎం కేసీఆర్ కూడా ప్రకటన చేశారు. పలువురు మంత్రులు కూడా చాలాసార్లు ఈ స్కీమ్ గురించి ప్రస్తావిస్తూ వచ్చారు. అయితే తాజాగా నిర్వహించిన కేబినెట్ భేటీలో... ఈ స్కీమ్ కు ఆమోదముద్ర పడింది. ఓ పేరును కూడా ఖరారు చేసింది ప్రభుత్వం.

**గృహలక్ష్మి పథకం... 3 లక్షల సాయం...**

సొంత జాగాలున్న పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం 'గృహలక్ష్మి' పథకం కింద రూ. మూడు లక్షల చొప్పున ఆర్థికసాయం అందించాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఫలితంగా నాలుగు లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. తొలి విడతలో నాలుగు లక్షల మందికి రూ.1 లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇళ్ల చొప్పున 119 నియోజకవర్గాలకు ఇస్తారు. వీటితో పాటు 43 వేల ఇళ్లు రాష్ట్ర కోటాలో ఉంటాయి. రూ. 12 వేల కోట్లతో ఈ పథకాన్ని అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్లను ఆ ఇంట్లోని గృహిణి పేరిటే మంజూరు చేస్తారు.



**నిబంధనలేంటి..?**

అయితే ఈ స్కీమ్ కు ఎలాంటి నిబంధనలు ఉంటాయన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది. గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారు ఈ స్కీమ్ కు అర్హులు అవుతారా..? ఏ ఏ అంశాలను ప్రతిపాదికన తీసుకుంటారు..? ఇంటి నిర్మాణానికి కనిష్ఠంగా ఎన్ని గజాల స్థలం ఉండాలి..? భూమి మగవారి పేరుపై ఉన్నప్పటికీ.. ఆ ఇంట్లోని మహిళని లబ్ధిదారుగా గుర్తిస్తారా..? తెల్లరేషన్ కార్డు తప్పనిసరి చేస్తారా..? వంటి ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. నిజానికి క్షేత్రస్థాయిలో చాలా మంది పేదలు డబుల్ బెడ్ రూం ఇళ్లపై ఆశలు పెట్టుకున్నప్పటికీ.. అవి వచ్చే పరిస్థితి లేదు. పూర్తిగా ఎలాంటి ఆధారం లేని వారికి మాత్రమే ఆ ఇళ్లను కేటాయిస్తున్నారు. అయితే సొంతంగా ఇళ్లు కట్టుకోవాలనే వారికి మాత్రం ప్రభుత్వం నుంచి సాయం అందే పరిస్థితి లేదు. గతంలో ఇందిరమ్మల్ల ఇళ్ల పథకంలో భాగంగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేది. కానీ ప్రస్తుతం ఆ స్కీమ్ లేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్... గృహ లక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. 4 లక్షల మందికి 3 లక్షల ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. తెలంగాణ కొత్తగా తీసుకొచ్చిన ఈ పథకంతో పేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి.ప్రభుత్వం అందించే మూడు లక్షల సహాయాన్ని పొందాలని చూస్తున్నారు ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు వచ్చినట్టు తెలుస్తుంది. లబ్ధిదారుల ఎంపిక స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవోలకు అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక నిబంధనలు కూడా సరళంగానే ఉండనున్నట్లు తెలుస్తుంది.

## పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి తగదు....

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కృపయ్య



**వేములపల్లి ఆగస్టు 7 ( మనం న్యూస్ ):** రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న సమ్మెను విరమింప చేయించేందుకు ప్రభుత్వము వారిని చర్చలకు పిలవకుండా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 33 వ రోజు చేరుకోగా తను కార్మికులకు సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. ప్రభుత్వము స్పందించి వారి జీతభత్యాలను పెంచడంతోపాటు అర్హులైన వారికి సహాయ కార్యదర్శిలుగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కార్మికులకు బి ఎల్ ఆర్ పంపిణీ చేసిన మధ్యాహ్నం భోజనాన్ని వారికి అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంజి శ్రీనివాస్, దైదగిరి, ఓ బి సి మండల అధ్యక్షుడు నాగవెల్లి కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల పెద్ద వెంకన్న, మాతంగి చంటి, ఎండి నవీద్, ఎస్.కె మహమ్మద్, సోహెల్,ముజామిల్, యాదమ్మతదితరులు పాల్గొన్నారు.

## పొగుట్టుకున్న ఫోన్ ను అప్పగించిన ఎస్ఐ నాగరాజు




**ఆత్మకూర్(ఎం),**
**ఆగస్టు 7 (మనం న్యూస్):**

మండలంలోని ఖప్రయిపల్లి గ్రామస్తుడు అయిన యాస రాంరెడ్డి, తన మోటోరోలా ఫోన్ ను 20 ఏప్రిల్ 2023 తేదీ ఆత్మకూర్ గ్రామానికి స్వంత పని మీద వచ్చి పొగుట్టుకున్నాడు. వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా, కొత్తగా ప్రవేశపెట్టిన సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఆ సెల్ ఫోన్ ను కనిపెట్టి, యాస రాంరెడ్డి కి సోమవారం అప్పగించారు. పోయిన ఫోన్ దొరికినందుకు సదరు వ్యక్తి ఆనందం వ్యక్తం చేస్తూ, ఎస్ఐ నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశాడు.

## జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డికి సన్మానం

**మోత్కూర్**
**ఆగస్టు 7 (మనం న్యూస్):**

జిల్లా నూతన అదనపు కలెక్టర్ వీరారెడ్డిని సోమవారం జిల్లా ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ కార్యక్రమంలో బర్రె సుదర్శన్, సురపంగి శివలింగం, రాజా నాయక్

## ఆస్తి తగాదాల నేపథ్యంలో వ్యక్తి దారుణ హత్య

### -ఆస్తికోసం అన్నను గొడ్డలితో నరికి చంపిన తమ్ముడు
### -ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**అడవిదేవులపల్లి**
**ఆగస్టు 7 ( మనం న్యూస్) :**

మానవత్వం మంట గలిసింది . ఆస్తి తాగాదాలా విషయం లో అన్నను తమ్మడు గొడ్డలితో నరికి దారుణ హత్య చేసినాడు. ఈ ఘటన నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి బాల్నేపల్లి గ్రామంలో దారుణం చోటుచేసుకున్నది. మండలం కేంద్రం బాల్నేపల్లి గ్రామంలో ఆస్తి కోసం అయిన వారే హత్య చేసిన సంఘటన సోమవారం సాయంత్రం 6 గంటలకు చోటుచేసుకుంది.మిర్యాలగూడ డి.ఎస్.పి వెంకటగిరి తెలిపిన వివరాల ప్రకారం బాల్నే పల్లి గ్రామానికి చెందిన జడ కాటమయ్యకు భార్య కుమారుడు ఉన్నారు భార్య గత కొంత కాలం క్రితం వదిలి వెళ్ళిపోగా కాటమయ్యకు పక్షవాతం వ్యాధి వచ్చింది కుమారుడు తనను పట్టించుకోకపోవడంతో తన బాబోగులు చూసుకోకపోవడంతో అదే గ్రామానికి చెందిన తన తమ్ముడి కుమారుడు జడ కోటేశ్వరరావును ఆశ్రయించాడు తనకు ఎకరం 10 గుంటల భూమి ఉందని తనను మంచిగా చూసుకోవాలని కోరగా జడ కోటేశ్వరరావు దానికి స్కానుకూలంగా స్పందించాడు కొన్ని రోజుల తర్వాత జడ కాటమయ్య కోటేశ్వరరావును తన భూమిని 20 గుంటలు కొనుగోలు చేయమని అడగగా కోటేశ్వరరావు 20 గుంటల భూమిని జడ కాటమయ్య వద్ద కొనుగోలు చేసినాడు ఆ డబ్బుతో కొన్ని రోజులు జీవనం సాగించాడు మరలా కోటేశ్వరరావును పిలిపించి తన వద్ద ఉన్న 30 గుంటల భూమిని నీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేస్తాను నా మంచి చెడులు చూసుకోవాలని కోరగా కోటేశ్వరరావు దానికి సరే అని చెప్పి నాలుగు నెలల క్రితం కాటమయ్య తన 30 గుంటల భూమిని తన తమ్ముడు కుమారుడైన కోటేశ్వరరావు పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది తన తండ్రి ఆస్తి తనకు ఇవ్వలేదని నా తండ్రి ఆస్తి నాకు ఇవ్వకుండా చేశాడని ఆస్తి మొత్తం కోటేశ్వరరావు పేరు మీద చేయించుకున్నాడని కోటేశ్వరరావు పై జడ కాటమయ్య కుమారుడు జడ కాశయ్య కక్ష పెంచుకున్నాడు గత కొన్ని రోజుల క్రితం ఇదే వ్యవహారంపై కోటేశ్వరరావును చేయి విరగొట్టగా జడ కాశయ్య జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు అప్పటినుండి కోటేశ్వరరావు పై పగబట్టి సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తన పెదనాన్న అయినటువంటి జడ కాటమయ్యకు స్నానం చేఈ ద్దామని వెళ్లిన కోటేశ్వరరావు పై గొడ్డలితో దాడి చేసి మెడపై నరికి హత్య చేయడం జరిగింది కోటేశ్వరరావు అక్కడికక్కడే రక్తం మడుగులో కుప్పకూలి ప్రాణాలు వదలడం జరిగింది కోటేశ్వరరావు హత్యకు కాశయ్యకు సహకరించినటువంటి మరో ఇద్దరు అదే గ్రామానికి చెందిన జడ నరసింహారావు జడ శ్రీనివాస్ సహకరించినట్లు మృతుని తమ్ముడు జడ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకున్నటువంటి డి.ఎస్.పి వెంకటగిరికి తెలపడం జరిగింది జరిగింది మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నట్లు తెలపడం జరిగింది డి.ఎస్.పి వెంకటగిరి వెంట మిర్యాలగూడ రూరల్ సిఐ సత్యనారాయణ అడవిదేవులపల్లి ఎస్సై హరిబాబు మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న దండు నరేష్, కరకాల రమేష్

**భువనగిరి,**
**ఆగస్టు 7 (మనం న్యూస్):**




ప్రజా యుద్ధనౌక, గాయకుడు గద్దర్ అంతిమయాత్రలో ఏల్ బి స్టేడియం నుండి అల్వాల్ వరకు ఐ న్ టీ యు సి పట్టణ అధ్యక్షులు, సంపతన్న యూవసేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేష్, వైస్ఆర్ తెలంగాణ పార్టీ ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు కరకాల రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్దర్ గత 1998 నుండి వారితో కళాకారుగా తెలంగాణ ఉద్యమంలో వారితో కలిసి పోరాటం చేసిన గుర్తులు యాదికి వస్తే చాలా బాధగా ఉన్నదని, పోరాడి సాధించుకున్న తెలంగాణ ఎవరి పాలు అయినది అని చనిపోయేవరకు బాధ పడుతూ చనిపోయారని, ఓ కళాకారులూగా ఆయన శిష్యులుగా, చాలా బాధగా ఉన్నదని, ఈ సందర్భంగా కళాకారులరా మేలుకోండి కుటుంబ పాలనా కాకుండా మన గద్దరన్న కోరుకున్న సామాజిక తెలంగాణ కొరకు పోరాటం చేదాం అని చివరి శ్వాస వరకు మాట్లాడాడు అని అన్నారు.

## వృద్ధులకు చేతి కర్రల పంపిణీ



**ఆత్మకూరు(ఎం), ఆగస్టు 7 (మనం న్యూస్):** సోమవారం మండలంలోని కూరేళ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య ఆధ్వర్యంలో డా.ఆరుట్ల కమలాదేవి అండ్ రామచంద్రారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీలా దేవి వృద్ధులకు చేతి కర్రలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, శ్రీధర్, శ్రీను,గ్రామ పంచాయితీ కార్యదర్శి గుర్రం వినోద్, గ్రామ ఉపసర్పంచ్ కొమ్ము నరేష్, గ్రామ కో-ఆప్షన్ మెంబర్ గణగాని శ్రీను, జిల్లా అధ్యక్షులు కూరేళ్ల రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి, సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్, సీపీఐ నాయకులు ఉప్పల ముత్యాలు, మారుపక వెంకటేష్, చెక్క వెంకటేశం, అఖిల పక్షం నాయకులు తదితరులు పాల్గొన్నారు.